


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 03 జూన్ 2025

పేజీలు - 10




"2014-19 టీడీపీ పాలనలో జడ్పీ పాలకమండలి వైసీపీ అధీనంలో ఉన్నప్పటికీ నాటి జీవో ప్రకారం అప్పటి జాయింట్ కలెక్టర్, ఇన్చార్జ్ సీఈవోగా జడ్పీ చైర్మన్ ప్రమేయం లేకుండానే బదిలీలు నిర్వహించారు. పారదర్శకంగా సాగాయి."

# జడ్పీ బదిలీల్లో.. అక్రమాలు!

- గత జీవోలు, నిబంధనలు గాలికి..
- చైర్మన్‌తో సహా వేదికపై ఆరుగురు
- ఉద్యోగ సంఘాల పేరు చెప్పి చక్రం తిప్పిన ఉద్యోగి
- అధికారుల పేరు చెప్పి రూ.లక్షలు వసూళ్ళు
- బదిలీలను అనుకూలంగా మార్చుకున్న వైసీపీ నేతలు

కడప బ్యూరో – మేజర్‌న్యూస్

జడ్పీ బదిలీల కౌన్సిలింగ్‌లో అక్రమాలు జరిగాయి. నిబంధనలు తుంగలోతొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఉద్యోగ సంఘం అడ్డుపెట్టుకుని ఓ అధికారి తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ.. చేసిన వసూళ్ళకు న్యాయం చేస్తూ అనర్హులకు అవకాశాలు కల్పించారు. వైసీపీ అనుకూల ఉద్యోగులకు పెద్దపీట వేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ జీవోలను పక్కన పెట్టి జడ్పీ సీఈఓ ఓబుళమ్మ ఏకంగా చైర్మన్ రామగోవిందరెడ్డి సమక్షంలోనే బదిలీ ప్రక్రియను పూర్తి చేయడం విమర్శలకు తావిస్తోంది. దీంతో వైసీపీ అనుకూల ఉద్యోగులు బదిలీ ప్రక్రియను తమకు అనుకూలంగా మార్చుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం జడ్పీలో సాధారణ బదిలీలకు మే 16 నుంచి జూన్ 2 వరకు అనుమతించింది. ఒకేచోట ఐదేళ్లు సర్వీస్ పూర్తిచేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలని ఉత్తర్వులు జారీచేసింది. ఆ మేరకు జిల్లా ప్రజాపరిషత్ శాఖలో ఎంపీడీవో స్థాయి నుంచి అటెండర్ వరకు పనిచేస్తున్న వారిలో ఒకేచోట 5 ఏళ్లు సర్వీస్ పూర్తిచేసిన వారు 164 మంది ఉన్నట్లున్నారు. మిగతా 2పేజీలో

# పోట్లదుర్తిలో ఉద్రిక్తత



- శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ ప్రహరీ నిర్మాణంతో చోటు చేసుకున్న ఘర్షణ
- భారీగా మోహరించిన పోలీసు బలగాలు
- ఆలయం వద్ద బైటాయించిన స్థానికులు
- ప్రజల సౌకర్యార్థమే ఎంపీ నిధులతో ప్రహరీ నిర్మిస్తున్నామటున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయుడు

2లో

యోగతో సంపూర్ణ

# ఆరోగ్యం



4లో

ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో

# న్యాయం చేయండి

## జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



కడప క్రైమ్ – మేజర్‌న్యూస్:

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కె. ప్రకాష్ బాబు, డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు

# ఎమ్మెల్యే వరద భూమి పూజ



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సోమవారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ నిర్వహించారు. గోపవరం పంచాయతీ పరిధిలో మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు నందు 27 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, యువ నాయకుడు బచ్చల ప్రతాప్, నాయకులు దోడియం సుబ్బారెడ్డి, గౌస్, కొండయ్య, ఓబుల్ రెడ్డి, సాకం నాగేశ్వర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.త్రీ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోఅదేవిధంగా పట్టణంలోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పెట్రోల్ బంక్ లో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ఐదో వార్డ్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వి మల్లికార్జున తో కలిసి ప్రారంభించారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం 03 జూన్ 2025

## గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి

### విశ్వహిందూ పరిషత్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలో గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రముఖ్ మల్లికార్జున రావు తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గోవధ, గో అక్రమ రవాణా ను పోలీసులు, మున్సిపల్ కమిషనర్ కలిసి పక్కాగా అమలు చేయాలని కోరారు. రానున్న అన్యమతస్థుల పండుగ నేపథ్యంలో వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. హిందూ సోదరులు కూడా గోవధ, గో అక్రమ రవాణా నివారణ సమాచారం తెలిస్తే తమ విశ్వహిందూ పరిషత్ సభ్యులకు కానీ, పోలీసులకు గానీ సమాచారం ఇచ్చి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు బద్వేలి నాగమునిరెడ్డి, కార్యదర్శి విజయకుమార్, సహ కార్యదర్శి రమేశ్, సేవా ప్రముఖ్ భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురికి జరిమానా విధించిన జడ్జి ముఖేష్ కుమార్

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో సోమవారం ఆరుగురికి దాదాపు పదివేల రూపాయల లోపు బద్వేల్ ఏ జె సి జె కోర్టు జడ్జి ముఖేష్ కుమార్ జరిమానా విధించినట్లు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంను విజయ వంతం చేద్దాం



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం స్థానిక శ్రీ శక్తి భవన్ నందు కమ్యూనిటీ కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశాన్ని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా మహిళా సంఘ సభ్యులను రిజిస్ట్రేషన్ చేసి భాగస్వాములు చేయడం ద్వారా యోగాంధ్ర డే ని విజయవంతం చేయాలని సూచించారు. జూన్ 27వ తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన వనం మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళా రెండు మొక్కలు ఇంటి ఆవరణలో నాటే కార్యక్రమాన్ని డ్వాక్రా మహిళలు విజయవంతం చేయాలని తగిన ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో చేసుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ ద్వారా రుణాలు కావాలని అడిగిన ప్రతి మహిళ కు వెంటనే రుణాలు మంజూరు చేయుటకు చర్యలు చేపట్టాలని కోరారు.డ్వాక్రా సంఘాల్లో చదువురాని మహిళలను గుర్తించి వారిని ఉల్లాష్ కార్యక్రమంలో ద్వారా డిజిటల్, ఫం క్షనల్ విద్యను అందించేటందుకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి, జైపాల్, గంగరాజు, నాగేశ్వరి హరికృష్ణ, మండల సమాఖ్య అకౌంటెంట్ చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి ఎంపీడీవోగా పరిపూర్ణ అరుంధతి

**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు ఎంపీడీవో కార్యాలయంలో, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా విధులను నిర్వహిస్తున్న పరిపూర్ణ అరుంధతి, ముద్దనూరు ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ సీఈవో ఉత్తర్వులు మేరకు ఇంచార్జి ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి తెలిపారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా వీధులను నిర్వహించిన ముకుంద రెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన విషయం తెలిసిందే.

# పోట్లదుర్తిలో ఉద్రిక్తత...





**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయముకు సంబంధించి ప్రహారి నిర్మాణంతో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. ప్రహరీ నిర్మాణం నిలుపుదల చేయాలంటూ స్థానికులు కొందరు వం ప్రసాద్ రెడ్డి, శివ వర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వీరారెడ్డి లతో పాటు తదితరులు అడ్డుకునే ప్రయత్నం చేసి బైటాయించారు. ఈ ఆలయం వద్ద చోటు భారీగా పోలీసు బలగాలు యర్రగుంట్ల సిఐ నరేష్ బాబు, ముద్దనూరు సీఐ దస్తగిరిల ఆధ్వర్యంలో మొహరించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఆలయమునకు సంబంధించి సర్వేనెంబర్ 657లో మూఎఉ ఎకరాల తొమ్మిది సెంట్లు స్థలం ఉందన్నారు. ఇందులో చాలా వరకు ఆక్రమణ జరిగిందన్నారు. ఆక్రములన్నిటిని తొలగించి ప్రహరీని పూర్తి విస్తీర్ణంలో నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేశారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయుడు మాట్లాడుతూ ఎంపీ రమేష్ నాయుడు నిధులతో శ్రీ పెద్దమ్మతల్లి ఆలయం ప్రారంభంలో ప్రహరీ నిర్మాణం చేస్తున్నామన్నారు. ప్రజల సౌకర్యార్థం ఈ నిర్మాణ పనులు చేస్తున్నామన్నారు. ప్రజల అభివృద్ధి కోసం దేవాలయ అభివృద్ధి కోసం ఎంపీ నిధులను ఖర్చు చేస్తున్నామన్నారు . ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎండోమెంట్ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఎంపీ నిధులతో ఉన్న విస్తీర్ణంలోనే ప్రహరీ నిర్మాణం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలాన్ని ఇన్చార్జి తాహసిల్దార్ యామిని అక్కడికి చేరుకున్నారు . ఈ సందర్భంగా ఇరు వర్గాలతో ఆమె ఎండోమెంట్ అధికారి జగన్మోహన్ రెడ్డితో కలిసి సమస్య పై మాట్లాడారు. కమిషనర్ ఉత్తర్వులు మేరకే ఇక్కడ పనులు చేస్తున్నామని ఎండోమెంట్ అధికారి ఇన్చార్జి తాహసిల్దార్‌కు తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతా ధికారులకు తెలియజేస్తామని ఇన్చార్జ్ తాహసిల్దార్ యామని వారితో తెలియజేశారు.

**ఘర్షణ వాతావరణం..**

మధ్యాహ్నం సమయంలో ఆలయం ప్రారంభంలో ఇరువర్గాల వారికి ఘర్షణ చోటుచేసుకుంది. ఒకరినొకరు తోపులాటలు పడ్డారు. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాల వారిని చదరగొట్టారు.

# జడ్పీలో బదిలీల.. గోల్‌మాల్..!

(మొదటి పేజీ తరువాయి)

అందులో భాగంగా ఉమ్మడి కడప జడ్పీలో సోమవారం ఉద్యోగుల బదిలీలు చేపట్టారు. అయితే ఈ బదిలీల్లో పారదర్శకత లోపించింది. జడ్పీలోని ఆయా విభాగాలలో ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసిన పరిపాలనాధికారులు, సీనియర్ అసిస్టెంట్లకు, జూనియర్ సహాయకులు, టైపిస్టులకు బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించారు. వాస్తవానికి 164 మంది బదిలీకి అర్హులు. కానీ వీరిలో బదిలీలకు 72 మందే దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. మిగిలిన 92 మందిని బదిలీ జాబితా నుంచి సడలించినట్లు తెలుస్తోంది. ఇందుకు యూనియన్ నాయకులనే కారణాలు చూపుతున్నారు. ఈ తతంగమంతా వైసీపీ అనుకూల అధికారులు వైసీపీ ముఖ్యనేతల ఆదేశాల మేరకు చేస్తున్నారని ఉద్యోగ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంలో రూ.లక్షలు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా సోమవారం బదిలీ కౌన్సిలింగ్ ప్రక్రియ సాగింది. ఇందులో జడ్పీలో పని చేస్తున్న ఓ ఉద్యోగి కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. సదరు ఉద్యోగి 2014 నుంచి జడ్పీలోనే మకాం వేసి ఉండటం, యూనియన్ పేరుతో పెత్తనం సాగిస్తున్నారు. సదరు ఉద్యోగి ప్రస్తుత బదిలీల్లో తమ చేతివాటాన్ని.. పలుకుబడిని ఉపయోగించి బదిలీ కోరుకునే, జాబితా నుంచి తప్పించిన ఉద్యోగుల నుంచి పెద్ద ఎత్తున వసూళ్ళు చేసినట్లు తెలుస్తోంది. జడ్పీ ఉన్నతాధికారులకు పెద్ద మొత్తంలోనే సమర్పించాలని చెబుతూ రూ.లక్షలు వసూళ్ళు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో ఉన్నతాధికారుల పాత్ర ఎంత అనేది ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవానికి జడ్పీలో వైసీపీ నేతల అండ ఉన్న పలువురు ఉద్యోగులు, సిబ్బంది 5 ఏళ్లు పైబడి తిష్టవేసి ఒకేచోట పనిచేస్తున్నవారు పదుల సంఖ్యలో ఉన్నారు. వీరిని ప్రస్తుత బదిలీల్లో కూడా కదిలించవద్దంటూ అధికారులపై తీవ్ర వత్తిడి తీసుకొచ్చినట్లు ప్రచారం సాగుతోంది. వారిని ఆదే స్థానాల్లో కొనసాగిస్తున్నట్లు సమాచారం. కాగా.. 2014-19 టీడీపీ పాలనలో జడ్పీ పాలకమండలి వైసీపీ ఆధీనంలో ఉన్నప్పటికీ నాటి జీవో ప్రకారం అప్పటి జాయింట్ కలెక్టర్, ఇన్చార్జ్ సీఈవోగా జడ్పీ చైర్మన్ ప్రమేయం లేకుండానే బదిలీలు నిర్వహించారు. పారదర్శకంగా సాగాయి. అయితే ప్రస్తుత జడ్పీ సీఈవో ఓబుళమ్మ మాత్రం జడ్పీ ఉద్యోగుల బదిలీలను చైర్మన్ రామగోవిందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. వీరితో పాటు మరికొందరు కూడా నిబంధనలకు విరుద్ధంగా వేదికపై కూర్చుని బదిలీ ప్రక్రయలో పాల్గొన్నారు. దీంతో అక్రమాలకు అవకాశం ఏర్పడింది. జడ్పీ పాలకమండలి వైసీపీ ఆధీనంలో ఉండడం, చైర్మన్ బదిలీ ప్రక్రియలో నేరుగా పాల్గొనడంతో బదిలీలను వైసీపీ నేతలు తమకు అనుకూలంగా మార్చుకున్నట్లు సమాచారం. దీంతో అర్హులైన ఉద్యోగులను అన్యాయం జరిగిందని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

## పట్టపగలే సెల్‌ఫోన్ దొంగతనంతో కలకలం - మండలంలో భద్రతపై ప్రశ్నార్థకం

**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లోపట్నూతల గ్రామంలో సోమవారం ఉదయం 11:40 నిమిషాలకు చోటుచేసుకున్న సెల్‌ఫోన్ దొంగతన సంఘటన మండలాన్ని ఒక్కసారిగా కుదిపేసింది. పగటి పూట చిన్నారి చేతిలో నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పరారైన దొంగతనంతో ప్రజల్లో భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అందిన వివరాల ప్రకారం, పట్నూతల గ్రామానికి చెందిన నారే సునీత (28) కులం తొగట తన కుమార్తె నైనిక (9) తో కలసి గ్రామంలోని పోస్టాఫీస్‌లో పని ముగించుకొని ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా, ఫోన్‌ను పాప చేతిలో ఇచ్చింది. అదే సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి పాప చేతిలో ఉన్న మొబైల్‌ను ఆకస్మాత్తుగా లాక్కొని సమీపంలోని కొండల వైపు పరుగులు తీసాడు. సునీత గట్టిగా అరవడంతో స్థానికులు స్పందించి ఆ దొంగను వెంబడించినా, అతడు గుట్టల మధ్యలో కనిపించకుండా పారిపోయాడు. ఎంత వెతికినా అతడి ఆచూకీ లభించలేదు. అనంతరం బాధితురాలు లింగాల పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**పోలీసుల అలసత్వం - భద్రతపై ప్రజల్లో ఆందోళన**

ఈ సంఘటన లింగాల మండలంలో భద్రతా పరిస్థితులపై అనేక ప్రశ్నలను రేపుతోంది. పగటి పూటే ఇలాటి దొంగతనాలు జరగడమేనంటే, పోలీసులు ప్రజలపై పర్యవేక్షణ నిర్వహించడంలో తీవ్రంగా విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొద్దికాలంగా రాత్రి గస్తీలు, సడెన్ చెక్కింగులు నిర్వహించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



దీంతో దొంగతనాలకు పాల్పడే దుండగుల్లో భయం లేకుండా పోయిందని, పోలీసులు కనిపించకుండా పోతే క్రైమ్ చేసే ఆలోచనలకు ఆస్కారం ఎక్కువవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. మరోవైపు, రాత్రి వేళల్లో బహిరంగ ప్రదేశాల్లో యువకులు మద్యం సేవించి గొడవలకు దిగుతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి. పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంచాల్సిన అవసరం ఎంతయినా వుంది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి గస్తీలు, నిఘా చర్యలు, కఠిన చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదలకు ఇంటి పట్టాలు .. బంజర భూమి పంపిణీ చేయాలని తాసిల్దార్‌కు వినతి

### సిపిఐ నాయకులు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానం ప్రకారం, పేదవాడికి ఇండ్లు, బంజర భూమి కేటాయించాలని, సిపిఐ మండల కార్యదర్శి సునీల్ తాసిల్దార్ మధురవాణికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ కలసపాడు మండలంలో ఇండ్లు లేని నిరుపేదల కు ఇంటి పట్టా ఇవ్వాలని, భూమిలేని వారికి భూమి ఇవ్వాలని కూటమి ప్రభు త్వం చెప్పిన వాగ్దానం ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో మూడు చెట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని వారు కోరారు. అలాగే ధరఖాస్తులు ఇచ్చి 10 మాసాల కాలమైనప్పటికీ ఒక్క అధికారి కూడా ఎంక్వైరీ చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. అలాగే బద్వేల్ నియోజకవర్గంలో ఏడు మండలాలలో 30 వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జా చేసి, జామాయిలు, బొప్పాయి, సపోటా, మామిడి వంటి పండ్లతోటలు వేసుకొని రికార్డులను తారుమారు చేసి గుంటూరు విజయవాడ ప్రాంతాల్లో ఉన్న వారికి అమ్ముకొని లక్షల రూపాయలు సొమ్ము చేసు కుంటున్న భూ బకాసురులను రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా కేవలం రెండు సెంట్లు ఇంటి జాగా కోసం రాత్రనకా పగలనకా, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ,సిమ్మ చీకట్లో నివాసముంటున్న పేదలకు ఇంటి పట్టాలి ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు డిమాండ్ చేస్తున్నామన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో సీపీఐ ఆధ్వ ర్యంలో భూ పోరాటం చేసిన ప్రతి ప్రాంతంలోని నిరుపేదలకు నివాసమున్నచోటే ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆ విధమైన ఆలోచన నేడు రెవెన్యూ అధికారులు విశాలమైన హృదయంతో పేదల పక్షాన నిలబడి వారికి పట్టాలు ఇచ్చేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటం చేస్తూనే ఉంటుందని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సునీల్ భాష లక్ష్మీదేవి సాయమ్మ వెంకటమ్మ చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు పోస్టర్లు విడుదల చేసిన వైసిపి నాయకులు



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 4న వెన్నుపోటు దినంగా ప్రకటించాలని పిలుపునివ్వడంతో చక్రాయపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి నివాసంలో వెన్నుపోటు దినోత్సవ గోడ పత్రాలు విడుదల చేశారు. ఈనెల నాలుగవ తేదీన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందులలోని పాత ఎమ్మెల్యే ఆఫీస్ దగ్గర నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నందున పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీలో పాల్గొని ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా వైయస్సార్ కార్యకర్తలు పోరాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసే వెన్నుపోటు పనులను ప్రతి ఒక్కరికి తెలియజేసేలా ఈ ర్యాలీ కొనసాగుతుందని జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రామాంజనేయ రెడ్డి,సర్పంచులు ఉరిమిండి శ్రీనివాసులు, బయనబోయిన శ్రీనివాసులు,గంగయ్య పురుషోత్తం నాయక్,ఎంపీటీసీ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షుడు దాసరి రాంబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు జనార్ధన్ రెడ్డి, సభాపతి నాయుడు, ఉత్తమ రెడ్డి,రాజాబాబు,మోహన్, నారాయణ,బషీర్ తదితరులు పోటు దినోత్సవ గొడవ పత్రాల ఆవిష్కరణలో పాల్గొన్నారు

# మోసం చేయడమే చంద్రబాబు నైజం

- చంద్రబాబు మోసాలపై నిరసనతో నిలదీద్దాం
- ఈనెల నాలుగో తేదీన వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేద్దాం
- ఎన్నికల హామీలు నెరవేర్చేంతవరకు ప్రభుత్వం పై పోరాటం
- వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి చేజిక్కి నంతనే వాటిని వదిలేసి ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నైజం అని వేంపల్లి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష ను పేర్కొన్నారు. సోమవారం వేంపల్లి గండి రోడ్డులోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఈనెల 4వ తేదీన పులివెందుల పట్టణంలో చేపట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను స్థానిక వైయస్ఆర్సీపీ నేతలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు మోసాలు అరాచకాలు అన్యాయాలపై తమ పార్టీ ఈనెల 4వ తేదీన పులివెందులలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు పరచకుండా ప్రజలను మభ్య పెడుతోంది అన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి సంక్షేమ పథకాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. అంతేకాకుండా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు.ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజలు పార్టీ శ్రేణులు పులివెందులలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయానికి తరలివచ్చి వెన్నుపోటు



దినాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాది ఖానా కమిటీ మాజీ చైర్మన్ బిఎస్ షేక్షావలి, జిల్లా కార్యవర్గ సభ్యులు కటిక. చంద్రశేఖర్, మాజీ డైరెక్టర్ సల్మా, ఎంపీటీసీలు బ్రహ్మయ్య, హబీవుల్లా, భారతి, మణి గోపాల్ రెడ్డి, సర్పంచ్ మునేష్, వైయస్ఆర్ సీపీ నాయకులు రవి, రామచంద్రారెడ్డి, బండల సుకూర్, రమేష్ బాబు, జయ రాములు, ఆదినారాయణ, శ్రీకాంత్ రెడ్డి, ఉమర్, రాహుల్, కమతం రాజా, ముత్యాల ఆంజనేయులు, గణేష్, షామీర్, మరక ఆంజనేయులు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 20వ తేది వరకూ ఉచిత యోగా శిక్షణ తరగతులు

### సద్వినియోగం చేసుకోవాలంటున్న మున్సిపల్ కమిషనర్ శేషఫణి



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాల ఈ నెల 20 వ తేది వరకూ జరుగుతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని యర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి కోరారు. 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా జూన్ 02 నుండి 20 వరకు యోగా గురువు గారిచే ఉచితముగా యోగా శిక్షణా తరగతులు ప్రతిరోజు నిర్వహించ బడుతాయని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు హాజరై విజయవంతం చేయాలని అదే విధంగా ఆసక్తి గల వారందరూ కూడా ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 3 ముద్దాయిలకి నాలుగు రోజులు శిక్ష విధింపు...!

### అర్బన్ సీఐ రాజగోపాల్, అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ..

**బద్వేల్, మేజర్‌న్యూస్:** తనిఖీలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో వాహనంతోలే వ్యక్తులను తనిఖీ చేయగా వారు మద్యం సేవించి ఉన్నట్లు తేల గా అదుపులోకి తీసుకొని సోమవారం అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయ మూర్తి కోర్టు నందుహాజరు పరచగా జూన్ 2 తేదీ బద్వేల్ టౌన్ పోలీస్ స్టేష న్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 3ముద్దాయిలను అడిష నల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి ముకేష్ కుమార్ ముద్దాయిలకు 4 రోజు లు విధించినట్లు అర్బన్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మద్యం సేవిం చి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బద్వేల్ అర్బన్ సిఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

## నేడు 5000 మందితో వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం ప్రొద్దు టూరు పట్టణంలో 5000 మంది ప్రజలతో వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నామని వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు చింతల దానమ్మ తెలిపారు. స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై 1 సంవత్సరం పూర్తి కావస్తున్నా చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వారికి తెలిపి వారితో కలిసి ఈ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. పట్టణంలోని శివాలయం సర్కిల్ నుండి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు పాల్గొని విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి, మహిళా నాయకురాళ్ళు పార్వతీ, గజ్జల కళావతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేద్దాం

### పోస్టర్లను ఆవిష్కరించిన వేముల మండల వైకాపా నాయకులు



**వేముల, మేజర్‌న్యూస్ :** 147 హామీలు సూపర్ - 6 పథకా లు ఇస్తానని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఒక్క పథకం కూడా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి పాలనను నిలదీస్తూ జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంగా భావించి జరగబోవు ర్యాలీ కార్యక్రమం విజయవంతం చేయాలని వేముల మండల వైకాపా నాయకులు వేముల వైఎస్ఆర్సిపి కన్వీనర్ నాగేళ్ళ సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరిస్తూ కార్యక్రమ విజయవంతానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రజలకు సేవ చేయడం కోసం ఆయన నాయకత్వాన్ని బలపరచడం కోసం ఆయన ద్వారా ప్రజల సంక్షేమని కాపాడడం కోసం మనమందరం కృషి చేయాలని నాగేళ్ల సాంబశివరెడ్డి పిలుపునిచ్చారు. పులివెందులలో జూన్ 4వ తేదీ వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పై మండల వైసిపి నాయకులు కార్యకర్తలతో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి సమావేశం నిర్వహించారు. అనంతరం వెన్నుపోటు దినం పోస్టర్ ను జెడ్పిటిసి కోకా టం వెంకట బయపురెడ్డి, మండల అధ్యక్షుడు చల్లా వెంకటనారాయణ, మండల నాయకుడు హేమాద్రి,కో ఆప్షన్ నెంబర్ మండి మాఫిర, పులి వెందుల నియోజవర్గం వైఎస్ఆర్సిపి వికలాంగుల అధ్యక్షుడు చాగలేటి భాస్కర, వైయస్సార్సీపి మండల ఉపాధ్యక్షులు నరుబోయిన గంగాధర, శివ శంకర్ రెడ్డి, సర్పంచ్ నాగప్ప, నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరిస్తూ వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేముల మండల వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపును పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని కాల్వ కట్ట నందు ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రజలకు అందుబా టులో 15రోజుల పాటు రేషన్ సరుకులు సరఫరా చేసే విధం గా రేషన్ డీలర్ల వద్దే పంపిణి చేసే కార్యక్రమాన్ని మాజీ ఎమ్మె ల్సీ తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య పర్య వేక్షించారు. కార్యక్రమంలో విఆర్వో రాజశేఖరరెడ్డి, అంకన్న, ఓబులేసు, సూరి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదో తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం విజయవంతం చేయాలి..!

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..!



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** జూన్ ఐదు ప్రపంచ పర్యావరణ దినోత్సవం విజయవంతం చేయాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు హరితంధ్రలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కమీషనర్ గారి సూచనలతో బద్వేల్ పురపాలక సంఘం నందు ఎన్జీవో కాలనీ , నాగుల చెరువు కట్ట మరియు శివాలయం రోడ్డు మొదలగు ప్రాంతాల్లో భారీగా చెట్లను నాటాలనే సంకల్పంతో దాదాపుగా 5262 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది అందులో భాగంగా ఈ రోజు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ పర్యవేక్షణలో రహదారి నెంబర్ చెట్లను నాటింది మార్కింగ్ గీస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు కావున ఈ కార్యక్రమాన్ని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తులసి రెడ్డిని కలిసిన శ్రీనాథ్



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** రాజం పేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అత్తింజేరి శ్రీనాథ్,ఆయన మిత్ర బృందం సుధాకర్,శ్రీనివాస్ సోమవారం వేంపల్లి లో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పలని సుబ్రమణ్యం స్వామి ప్రసాదాన్ని తులసి రెడ్డికి ఇచ్చారు.రాజంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై, నియోజక వర్గం సమస్యలపై చర్చించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో అటు వైకాపా, ఇటు టిడిపి కూటమి పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందాయని, ప్రజలు మళ్ళీ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తులసి రెడ్డి అన్నారు. నిరాశా, నిస్పృహలకు లోను కాకుండా అన్నమయ్య ప్రాజెక్టు, నిర్వాసితుల సమస్యలు, రైతాంగ సమస్యలపై, గల్ఫ్ దేశాలలో ఉన్న వారి సమస్యల పై పోరాడాలని తులసి రెడ్డి శ్రీనాథ్‌కు సూచించారు.

## ప్రకృతి వ్యవసాయ రైతులకు సన్మానాలు




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని దొండ్ల వాగు, మరియు పార్నపల్లి గ్రామాలలో గ్రామసభలు ర్యాలీలు ప్రకృతి వ్యవసాయ ఉత్తమ రైతులకు సన్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతులు మహిళలు వివో ఏలు, ఏపీసీన్ఫ్ సిబ్బంది అందరూ హాజరు కావడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం గురించి రైతులను ఉద్దేశించి లింగాల మండలం ఇన్చార్జి జయ నాయక్ మాట్లాడుతూ పీఎండ్స్ వేసుకోవడం వల్ల భూమిలో లోపించిన పోషకాలు తిరిగి పనరావృత్తమైతాయి, భూమి గుల్లభారుతుంది, వానపాములు వృద్ధి చెందుతాయి, రసాయన ఎరువుల పెట్టుబడి తగ్గుతుంది, పంటలు సస్యశ్యామలంగా పండుతాయి. నీటి తడులు కూడా తగ్గుతాయి, పి ఎం డిఎస్ ( నవధాన్యాలు) సాగువల్ల అనేక లాభాలు ఉన్నాయని, ఖాళీ భూములలో తప్పకుండా పిఎండిఎస్ వేసుకుని 45 రోజులు గడిచిన తర్వాత పూత దశలో ఉన్నప్పుడు భూమిలో పల్టరు కొట్టుకోవడం, లేదా పశువులకు మేతగా వాడుకోవడం వల్ల పశువులలో ఆరోగ్యంతో పాటు పాల దిగుబడి కూడా పెరుగుతుందని, పశువుల మేత కొరత తీరి పశువుల మేత కూడా ఆదా అవుతుందని, జయ నాయక్ తెలియజేశారు. అదేవిధంగా విఓఏ,లు దొండ్లవాగు సుబ్బమ్మ, పార్నపల్లి సుజాతమ్మ గారు మాట్లాడుతూ మా గ్రామంలోని రైతులందరికీ నవధాన్యాల సాగును,, నవధాన్యాల వల్ల వచ్చే లాభాలను వివరించి, అలాగే పెరటి తోటలను ప్రతి మహిళ ఇంటి ముందు సాగు చేసుకుని నాణ్యమైన కూరగాయలతో కూరలు వండుకొని మంచి ఆరోగ్యాన్ని పొందాలని, వైద్య ఖర్చులు తగ్గించుకొని ఆరోగ్యంగా ఉండాలనివివరిస్తానని, సభకు వచ్చిన రైతులందరూ పెరటి తోటలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఓఏలు సుబ్బమ్మ, సుజాతమ్మ, హేమలత, ఓబీలు స్వరూప, గౌతమి, లీడ్ ఫార్మర్ గురులక్ష్మి, లింగాల ఐ సి, లు నాగేంద్రమ్మ, పి జయలక్ష్మి, బాదుల్లాబి, యు శోభ, శోభారాణి, హరిత, గంగా భవాని, కాసింబి, శశికళ, పివి రమణ, పి రవి, ప్రకృతి వ్యవసాయ లీడ్ ఫార్మర్ మౌలాలితో పాటు లింగాల మండలి ఇన్చార్జ్ జయ నాయక్ పాల్గొని ఉత్తమ రైతులకు సన్మానాలు చేయడం జరిగింది, అలాగే ర్యాలీలు చేయడం కూడా జరిగింది.

## వాలయం భూమి కబ్జా చేసే ప్రయత్నం అడ్డుకున్న ఆలయ ఈవో చైర్మన్

### దేవస్థానం భూమి కబ్జా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం ఆలయ చైర్మన్ శివారెడ్డి ఈవో రామలింగారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని రూపరాంపేట పురాతనశివాలయంకు చెందిన భూమినీ కబ్జా చేసేందుకు ప్రయత్నించగా విషయం తెలుసుకుని అడ్డుకున్న ఆలయ ఈవో చైర్మన్ మున్సిపాలిటీ పరిధిలోని రూపరాంపేట శివాలయం కు చెందిన భూములు గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ విలేజ్ లో సర్వే నెంబర్లు 982/1. 982/2 లలో 9ఎకరాల 72 సెంట్లు భూమి కలదు ఆలయ చైర్మన్ పాటూరు శివ శంకర్ రెడ్డి ఆలయ ఈవో రామలింగారెడ్డి కొండ్రెడ్డి గంగిరెడ్డిలు సర్వే చేయించి శివాలయం భూమికి సంబంధించిన హద్దులు ఏర్పాటు చేసుకున్నారు ఆ భూమి మున్సిపాలిటీ పరిధిలో ఉండడం ఆ భూమి విలువ కోట్లల్లో ఉండటంతో కబ్జాదారుల కన్ను పడింది సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు శివాలయం సంబంధించిన భూమి సుమారు 15 సెంట్లు ఆక్రమించేందుకు పునాదులు తీసి ఉంచారు విషయం తెలుసుకున్న శివాలయం చైర్మన్ శివ శంకర్ రెడ్డి ఆలయ ఈఓ కలిసి సదరు స్థలాన్ని పరిశీలించి అది శివాలయం చెందిన భూమిగా నిర్ధారించి పునాదులు పై మట్టి వేయించి యధా ప్రకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామలింగారెడ్డి చైర్మన్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ శివాలయం సంబంధించిన భూమిలో ఎటువంటి ఆక్రమణలు చేయాలని చూసినా కట్టడాలు నిర్మించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మీ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ శివశంకర్ రెడ్డి, ఆలయ ఈవో రామలింగారెడ్డి, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## అగ్నిమాపక కేంద్రం నిర్మాణాని కై భూమి పూజ



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామ సమీపంలో, అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికై, భూమి పూజ ను చేయడం జరిగింది. జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఇక్కడ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం

### యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా యోగా శిక్షణా తరగతులు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని యోగా శిక్షకులు పేర్కొన్నారు. సోమవారం యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో యోగ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగ వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు.అలాగే వివిధ మండలాల్లోని పాఠశాల విద్యార్థులకు యోగ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆరుబయట ప్రాంగణాల్లో సూర్య నమస్కారాలు యోగ ఆసనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీని విజయవంతం చేద్దాం

### నరేన్ రామానుజుల రెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** వైసీపీ రాష్ట్ర పిలుపుమేరకు ఈనెల 4 వ తేదీ వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి నరేన్ రామానుజుల రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో పార్టీ నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమిపాలనకు ఏడాది కాలం గడిచిందని. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెన్నుపోటుకు గురై ఏడాది కాలం పూర్తవుతుందన్నారు రాజకీయాలు రాజశేఖర్ రెడ్డి కుటుంబం రాజసంతో చేస్తే చంద్రబాబు ప్రజలు మోసగించేందుకు కృషి చేస్తున్నాడనారు. మామ ఎన్టీఆర్ కు మొదటిసారి వెన్నుపోటు పొడిచి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అధికారం కోసం అబద్ధాలు చెప్పి మోసగించారన్నారు. 2014 రాష్ట్ర ప్రజలకు మోసపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలను మోసగించారని 2024లో ప్రజలను మభ్యపెట్టి ఇచ్చిన హామీలు నెరవేర్చక రెండోసారి మోసం చేశారన్నారు సూపర్ సిక్స్ పథకాలలో పెన్షన్లు తప్ప సంవత్సర కాలం గడిచినా ఏ ఒక్క పథకం అమలు చేయలేదన్నారు గ్యాస్ సిలిండర్ ఉచితం అని చెప్పి మొదటి సిలిండర్ కు లబ్ధిదారులకు డబ్బులు వేసి రెండో సిలిండర్ కు ఇంతవరకు డబ్బులు వేయలేదని ఇదేనా హామీలు అమలు చేయడం అని ఆయన ప్రశ్నించారు ప్రతి నెల ఒకటో తేదీ రాష్ట్రంలో పెన్షన్లు పంపకానికి చంద్రబాబు వెళ్లగా నియోజవర్గ స్థాయిలో ఎమ్మెల్యేల తో పాటు లోకేష్ కూడా పెన్షన్ల పంపిణీకి వెళ్లలేదని ఎందుకంటే ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ప్రజలు నిలదీస్తారని భయపడి వెళ్లలేదన్నారు. చంద్రబాబు హామీలతో సంవత్సరానికి లక్షా 80 వేలు అందివాల్సి ఉండగా 4 వేలు పింఛన్ తప్ప ఏ పథకం అమలు కాలేదు అన్నారు. జ్యోతుల నెహ్రూ, జెసి ప్రభాకర్ లాంటి సీనియర్ నాయకులు పథకాలు అమలులో ఫెయిల్యూర్ అయ్యాం మళ్లీ గెలిచే ప్రసక్తే లేదని బహుటంగా విమర్శిస్తున్నారని. ఈ కూటమి ప్రభుత్వ పనితీరు ఎట్టిదో రాష్ట్ర ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు. మహానాడులో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిని తెలియపరచాల్సి ఉండగా చంద్రబాబు లోకేష్ ల పొగడ్తలతో పబ్బం గడపారని ఆయన ప్రశ్నించారు .కరోనా సమయంలో కూడా ఇచ్చిన హామీలను సాకులు చెప్పకుండా అమలుపరిచిన ఘనత జగన్ దని ఇచ్చిన హామీలు అమలుపరిచేందుకు చేతకాక ఏవేవో సాకులు చెబుతూ కాలం గడుపుతున్నది చంద్రబాబు. నాయుడు అని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జరిమానా కట్టలేదని 10రోజుల జైలు శిక్ష




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** జరిమానా కట్టలేదని 10రోజుల జైలు శిక్ష విధించారు మైదుకూరు రెండవ అదనపు మేజిస్ట్రేట్, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మే నెల 16వ తేదీన సాయంత్రం మైదుకూరు నాలుగు రోడ్ల కూడలిలో వాహనం తనిఖీలల్లో భాగంగా మద్యం సేవించి వాహనం నడిపినందుకు మైదుకూరు మండలం, విశ్వనాధపురం గ్రామానికి చెందిన సిరివెళ్ల దేవసహాయం కుమారుడు చెంద్రయుడు(24) మద్యం సేవించి వాహనం నడుపుతుండగా అర్బన్ సిఐ రమణా రెడ్డి అతనిని పట్టుకొని అర్బన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 178/2025 సెక్షన్ 185 మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి కోర్ట్ కు హాజరు పరచగ సోమవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 5వేల రూపాయాల జరిమాన విధించారు.జరిమానా కట్టనందుకు అతనికి 10రోజుల శిక్ష విధించినట్లు మైదుకూరు ఎస్ ఐ సుబ్బారావు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



లింగాల మేజర్ న్యూస్ 2006- 2007 బృందం వారు లింగాల మండలం బోనాల గ్రామంలోని పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మా నిం చడం, వారిచే మొక్కలను నాటించడం, పూర్వ స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకోవడం,ఆ తదుపరి విలువలతో కూడిన జీవితం, కుటుంబ బాధ్యతలు, నైతికత్వం, పిల్లల పెంపకం అనే అంశాలపట్ల మాట్లాడుకోవడం విజయ వంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషయ్య, శ్రీరామిరెడ్డి, ఆది లక్ష్మి, శ్రీహరి, మాధసూదన రెడ్డీ, నాగా రవీంద్రా రెడ్డి విద్యార్థులు ఆదిత్య శర్మ, ప్రవీణ్, రవి, రాఘవేంద్ర, ఓబులేసు, ఆనంద్, గోపాల్ మమత, గౌతమీ, నాగలక్ష్మి, వసుంధర, రాణి, స్రవంతి, సుచిత్ర పాల్గొన్నారు

# యోగాలో ప్రాణాయామం ఎంతో ప్రాముఖ్యత



పులివెందుల మేజర్ న్యూస్ 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం సోమవారం భూ నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మనసు ప్రశాంతత శరీర ధృడత్వం పై యోగా ప్రభావం ప్రయోజనాలు గురించి తెలియజేసి పలు యోగా ఆసనాలు వేయించడ మైనది. అనంతరం వారు మాట్లాడుతూ శరీరానికి ప్రాణం పోసేది శ్వాస. శ్వాస ఆగిపోతే జీవితం ఆగిపోయినట్టే. అందుకే రోజువారీ దినచర్యలో శ్వాసను నియంత్రించడం చాలా అవసర మని యోగ చెబుతోంది. సంస్కృతం లో, "ప్రాణ" అంటే ప్రాణశక్తి లేదా శక్తి, "యమ" అంటే నియంత్రణ. యోగాలో ప్రాణాయామం ఎంతో ప్రాముఖ్యత కలిగింది. ఆయువును పొడిగించే ఆసనాన్నే ప్రాణాయామం అని చెప్తారు. మనస్సును నియంత్రించ డానికి అనుసరించే అత్యంత ముఖ్యమైన పద్ధతుల్లో ఇది ఒకటి. మనిషి ఎక్కువ కాలం జీవించడానికి ప్రాణా యామం సహాయపడు తుంది. ప్రాణాయామం లేదా శ్వాస నియంత్రణ, అనేక శారీరక, మానసిక ప్రయోజనాలను అందిస్తుంది. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని సంరక్షిస్తుందని సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# మలేరియా నివారణపై వేల్పుల గ్రామంలో అవగాహన కార్యక్రమం



వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలోని స్థానిక వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పుల గ్రామంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా వేల్పుల గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంను సిబ్బంది ఆద్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు దోమకాటు వల్ల కలిగే వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, గురించి వివరించబడింది. దోమల వృద్ధిని అరికట్టే విధానాలు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచడం, నీటి నిల్వలను తొలగించడం, దోమకాటు గురి కాకుండ దోమతెరాలు వాడటంపై ప్రజలకు అవగాహన కల్పించడమైనది ప్రత్యేకంగా గర్భిణులు, చిన్న పిల్లలు, వృద్ధులు ఈ వ్యాధులకు గురికాకుం డా వారి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా తెలియజేశారు. సూపర్‌వైజర్ రమేష్, సిహెచ్ఓ. వీణాకుమారి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, నాగేశ్వరి, ఆశా కార్యకర్తలు శాంతి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# శివాలయంలోని కోనేరును శుభ్రం చేసిన యూట్యూబ్ బాలనాగిరెడ్డి బృందం

## నగరి శ్రీకాంత్ 200 మందికి అన్నదానం

దువ్వూరు, మేజర్ న్యూస్ : నంద్యాల - కడప జిల్లా ఇడమడక గ్రామంలోని అతి పురాతన ఆలయం జలకంటేశ్వర ఆలయం ఉన్నది. ఆ దేవాలయానికి సంబంధించి ప్రాచీనం కలిగిన కోనేరు అతి పురాతనంగా ఉండేది. ఆ కోనేరు లో మందు సీసాలతో, పిచ్చి పిచ్చి మొక్కలతో నిండిపోయింది. అది గమనించిన యూట్యూబర్ పిప్పళ్ల బాల నాగిరెడ్డి బృందం సహాయంతో ఇడమడక గ్రామంలో కోనేరు శుభ్రపరచడం జరిగింది. అద్వానంగా ఉన్న కోనేరును శుభ్రం చేయడంతో గ్రామస్తులు బాలనాగిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన భక్తులకు దాదాపుగా 200 మందికి పైగా ఇడమడక గ్రామానికి చెందిన నగరి శ్రీకాంత్ ఆధ్వర్యములో ఇడమడక హెూటల్ నుంచి ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతము కోనేరు పరిశుభ్రంగా ఉండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు



# పసుపు, అరటిలో అధిక దిగుబడులకు శాస్త్రవేత్తలు సూచనలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : అరటి,పసుపు పంటలలో అధిక దిగుబడులను సాధించేందుకు రైతులకు సూచనలు, సలహాలు శాస్త్రవేత్తలు అందించారు. సోమవారం మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డిపల్లె, తిప్పిరెడ్డిపల్లె, జంగంపల్లె, విశ్వనాథపురం, కేసిలింగాయపల్లెల్లో వికసిత కృషి సంకల్ప అభయన్ కార్యక్రమాలలో భాగంగా ముఖ్యమైన ఉద్యాన పంటలైన పసుపు, అరటి, కాయగూరలైన మిరప, టమోటా, ఉల్లి, పంటల మీద సమగ్ర నేనైనా యాజమాన్య పద్ధతులైన విత్తనశుద్ధి, వేసవిలో లోతైన దిగ్గులు, లింగాకర్షణ బట్టల ఉపయోగం, జిగురు అట్టల వినియోగం, సమగ్ర సస్య రక్షణ చర్యలు, రసాయనిక ఎరువుల వినియోగం మొదలైన విషయాలి గురించి తెలియచేసారు. ఈ విషయాలను వ్యవసామ పరిశోధన సంస్థ ఊటుకూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె. సునీల్ కుమర్ తెలియజేశారు. అంతేకాకుండా చిరుధాన్యాం ఆవశ్యకత, రకాలు, యాజమాన్య పద్ధతుల గురించి, జాతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. సుబ్బరాయుడు, డాక్టర్. జి. శ్యాం ప్రసాద్,డాక్టర్ ఎ.వి.ఉమకాంత్ లు క్రుప్తంగా వివరించారు. వనిపెంట పశు వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ పశు పోషణ, యజమాన్య పద్ధతుల గురించి వివరించారు. జిల్లా పకృతి వ్యవసాయ అధికారి ప్రవీణ్ పకృతి వ్యవసాయ పద్ధతుల గురించి క్లుప్తంగా తెలియజేసారు. వ్యవసాయ అధదరి బాల గంగాధర్ రెడ్డి వ్యవసాయ రంగంలోని విత్తనాల పంపిణి గురించి తెలియ జెశారు. కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ మట్టి నమూనా యొక్క ప్రాధాన్యత, ఎరువుల వినియోగం, సమగ్ర పోషక యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ అరటి,బొప్పాయి, మిరప, పసుపు పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు, రకాల గురించి వివరించారు. కొత్తపల్లి గ్రామ సర్పంచ్ నాగేంద్ర ప్రసాద్, వివిధ సచివాలయాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఆర్టికల్చర్ అసిస్టెంట్లు అన్ని గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు,

# వాగ్దేవి సిబిఎస్‌సి స్కూల్ ప్రారంభం




ప్రొద్దటూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెద్దశెట్టిపల్లి ప్రాంతం లో వాగ్దేవి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) పాఠశాలను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఏర్పాటు చేసిన పాఠశాల, తరగతి గదులను, ప్లేగ్రౌండ్‌ను సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాగ్దేవి విద్యాసంస్థలు గత ముప్పై ఏళ్ళు పైగా ప్రొద్దటూరు చుట్టూ ప్రక్కల ప్రాంతం వారికి నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను ప్రయోజ కులుగా తయారు చేసిందని ఇకముందు కూడా ఇలాగే ఇంతకంటే మెరుగ్గా కొనసాగించాలని తెలిపారు. అత్యాధునిక పరికరాలతో అంతర్జా తీయ ప్రమాణాలతో విద్య భోధన చెయ్యడం అభినందనీయం అని కొనియాడారు. చైర్మన్ జి. హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య ఇవ్వడం తమ ప్రధమ కర్తవ్యం అని తెలిపారు. కరెస్పాండంట్ జి. చంద్రావతి మాట్లాడుతూ పెద్ద నగరాల్లో అందించే విద్య అతి తక్కువ ఫీజుతో వాగ్దేవి పాఠశాలలో అందిస్తున్నా మని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం. అరుణ అతి తక్కువ ఫీజుకే నాణ్యమైన విద్య అందిస్తూ.. పేదల ఉన్నత చదువులను అందించడం తమ పాఠశాల ప్రధమ కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు.

# వెన్నుపోటు పోస్టర్లను ఆవిష్కరించిన వైకాపా నాయకులు

సింహాద్రిపురం మేజర్ న్యూస్ వెన్నుపోటు,మోసాలకు, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబుఅని, ఎన్నికల హామీలను నెరవేర్చక పోగా, ఉన్న పథకాలకు తూట్లు పొడుస్తున్నారని, ఈనెల జూన్ 4వ తారీఖు నిర్వహించబోవు వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు పోస్టర్లను ఆవిష్కరిస్తూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం సింహాద్రిపురం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో జూన్ 4 వ తేదీన వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ కి సంబందించిన పోస్టర్ ని విడిదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వై. యస్. ఆర్. సి. పి నాయకులు వి. రామమోహన్ రెడ్డి,బి ఎన్ బ్రహ్మానంద



రెడ్డి, సి. కిషోర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, సి. భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జయ చంద్ర రెడ్డి, శివా రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, ఏ భాస్కర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు ఎం ఏ బషీర్, హాజవలి, బిలాల్, గౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



యర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 4వ నిర్వహించ బోవు వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 4 వ తేదీన నిర్వహించ బోవు వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారూ. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చలేని కారణంగా ప్రజలను మోసం చేసి సూపర్ సిక్స్ అంటూ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా తుంగలో తొక్కిన కారణంగా వీటిని నిరసిస్తూ చేపట్టే కార్యక్రమానికి ప్రజలు నాయకులు, కార్యకర్తలు ఈ కార్య క్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల జడ్పిటిసి సభ్యులు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తమ్మి శెట్టి బాలయ్య, పార్టీ నాయకులు సూర్య నారాయణ రెడ్డి, రామలింగా రెడ్డి, మాడిశెట్టి శివ, నారాయణ రెడ్డి, ఓబుల్ రెడ్డి , షాహిద్, శ్రీకాంత్‌రెడ్డి రవి ప్రకాష్, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## “వెన్నుపోటు”కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### వైసీపీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి

చెన్నూరు మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జూన్ 4న నిర్వహించనున్న “వెన్నుపోటు”నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.చెన్నూరులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెన్నుపోటు రాజకీయాలతో ఎదిగిన చంద్రబాబు గత ఎన్నికల్లో అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు.ఏడాదిలో చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు సారధ్యంలో కూటమి సర్కార్ ఏర్పడి ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రజలపై భారాలు మోపడాన్ని నిరసిస్తూ ఈ నెల 4వ తేదీన ‘వెన్నుపోటు దినం’ పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టిందని అందులో భాగంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వ విధివిధానాలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు చేపట్టడం జరుగుతుందన్నారు. కమలాపురంలో జరిగే నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున




తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో వైసీపీ మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఎంపీపి చీర్లసురేష్ యాదవ్, వైసీపీ నాయ కులు దుంప నాగిరెడ్డి,తుంగ చంద్రయాదవ్,టి.ఎన్ చంద్రారెడ్డి, హస్రత్, వారిష్, నిరంజన్ రెడ్డి రమేష్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,నీలం వెంకట సుబ్బారెడ్డి, రవిరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలి

### ఆర్‌సిపిరాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ గత ఆరు నెలల కాలం నుంచి చాంద్ బాషా భార్య భర్తల మధ్య కుటుంబంలో కలహాలు ఉండేవని వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలిశాయని ఈ విషయమై పోలీస్ స్టేషన్లోనూ, పెద్దమనుషుల తోనూ పంచాయతీలో జరుగుతున్న నేపథ్యంలో కువైట్ నుంచి వచ్చిన వారి మామ ఆ ప్రాంత విందులో ఉన్న చాంద్ భాషాను నడిరోడ్డుపై కొట్టుకుంటూ ఇడ్చుకుంటూ బలవంతంగా ఇంటి లోనికి లాక్కెళ్ళి ఇంత దారుణంగా హత్య చేయడం ఎంతో విచారకరమని పోలీసులు దీనిపై లోతైన విచారణ చేపట్టాలని దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. సమాజంలో చట్టాన్ని చేతిలోకి తీసుకున్న వారికి ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్న భయం కల్పించకపోతే ఇలాంటి హత్యలు దాడులు మరింత పెరిగే అవకాశం ఉంటుందని ఇలాంటి వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో మాగబుల్ బాషా, మడగలం ప్రసాద్, పాల్గొన్నారు.

## పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో పాఠశాల ప్రారంభించక ముందే విద్యార్థులకు యాజమాన్యాలు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం కడప కలెక్టరేట్ గ్రీవెన్స్ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి గారికి వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలలుగా వేసవి సెలవులుగా ప్రకటించడం జరిగింది. అయితే మళ్లీ జూన్ 12వ తేదీన పాఠశాలల ప్రారంభం జరుగుతున్నాయి. కాగా ఈ రెండు నెలల పాటు విద్యా సంస్థలలో ఉన్నటువంటి తరగతి గదిలలో దుమ్ము, ధూళి చీడపురుగులు, వర్షానికి విషపురుగులు వంటి ఏర్పడి ఉంటాయి గదులలో బెంచీలల్లో మట్టి, బూజులు పట్టడం వంటివి పట్టడం జరుగుతాయి. విద్యా సంస్థలలో సరి అయినసదుపాయాలు లేక గతంలోనే విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు ఇప్పటికైనా విద్యార్థులకు సరిపడ తరగతి గదులు, ఉన్నత విద్యను, పాఠ్యపుస్తకాలను, క్రమశిక్షణ, ప్లేగ్రౌండ్, వాష్రూమ్స్, వంటివి జాగ్రత్తగా తీసుకుని విద్యార్థులు అందరూ కూడా




అనారోగ్యానికి గురి కాకుండా జాగ్రత్తలు వహించాలని వారు అన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించలేని సమయంలో ఉద్యమించడానికి సిద్ధమవుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు ఉదయ్, అఖిలేష్ పాల్గొన్నారు

## నిరుద్యోగ భృతి పై ప్రస్తావన ఎక్కడ

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ సోమవారం నాడు జిల్లా కార్యాల యం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నా ఇంత వరకు హామీ అమలుకు నోచుకోలేదు అన్నారు.కడపలో జరిగిన మహానాడు లో అయిన నిరుద్యోగ భృతి ఇస్తారని నిరుద్యోగ యువత ఆశగా ఎదురు చూసారని వారందరికీ నిరాశే కలిగిందని అన్నారు.కావున ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా నిరుద్యోగ భృతి




అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బా. నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే.ఆదిల్ పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం : సిపిఐ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని, వాటి సాధన కొరకు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా నిర్వహించారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, రెండు ఎకరాల బంజర భూమి కేటాయిస్తామని, ఎన్నికల వాగ్దానం నీటి మాటలైనా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ లు పోరుమామిళ్ల మండలంలోని ప్రతి పేదవాడికి గూడు కోసం మూడు సెంట్లు ఇంటి పట్టా, కుటుంబ పోషణ కోసం రెండు ఎకరాల బంజర భూమి, కేటాయించి సూపర్ సిక్స్ పథకాలు ప్రతి మహిళ కు నెలకు 1500 చొప్పున ఏడాదికి 18,000 ఇవ్వాలని, ఎంతమంది బిడ్డలు కన్నా ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు తల్లికి వందనం ఇస్తామని, యువతకు నిరుద్యోగ బృతి 3000 అందించి, రెండు లక్షల మంది కి ఉద్యోగాలు కల్పిస్తామని,ప్రతి మహిళ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు కల్పిస్తామని, ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు కనపడే విధంగా ఏడాదికి 20వేల రూపాయలు అందిస్తామని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలేనా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు




మస్తాన్ లు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీరుపై మండిపడ్డారు. వెంటనే కూటమి ప్రభుత్వం ఈ పథకాలు అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే 11 సంవత్సరాలుగా కాపురం ఉంటున్న తిరుపతిరెడ్డి కాలనీవాసులకు క్రమబద్ధీకరించి ఇంటి పట్టాలు మంజూరుచేయాలని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, కార్యవర్గ సభ్యులు పి వి రమణ, చెన్నయ్య, పిరయ్య, రేణుకమ్మ, విశ్వాసమా, గురమ్మ, షాహిదా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## యోగి వేమన పరిధిలో జరగబోవు బీఈడీ పరీక్షలను వాయిదా వేయాలి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప యోగి వేమన యూనివర్సిటీ పరిధిలో జరగబోవు బీఈడీ పరీక్షలను డీఎస్సీ పరీక్ష నేపథ్యంలో వాయిదా వేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఆరవ తేదీ నుండి డీఎస్సీ పరీక్షల నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఈ తరుణంలో టిటిసి చేసిన విద్యార్థులు యోగి వేమన యూనివర్సిటీ పరిధిలో బీఈడీ చదువుతున్న విద్యార్థులకు 16వ తేదీ నుండి పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడం వలన టిటిసి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని తక్షణమే బీఈడీ పరీక్షలలో వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు అనేక సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం అభ్యర్థులు ఎంతగానో ఎదురు ఎదురు చూశారని తెలిపారు




తక్కువ సమయం వచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదని అభ్యర్థులు ఎంతగానో కష్టపడు తున్నారు ఈ నేపథ్యంలో యోగి వేమన యూనివర్సిటీ బీఈడీ పరీక్షల షెడ్డులు విడుదల చేయడంతో టిటిసి విద్యార్థులు సతమతమవు తున్నారు తక్షణమే యూనివర్సిటీ అధికారులు బీఈడీ పరీక్షలు వాయిదా వేయాలని కోరారు

# వెన్నుపోటు దినం కార్యక్రమానికి తరలి రండి

## రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం

## వెన్నుపోటు దినం పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ మనోహర్ రెడ్డి, వైసిపి నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో సోమవారం పులివెందుల మున్సిపాలిటీవైసిపి నాయకు లు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కోడి రమణ, మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారాయణస్వామి, గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి,గజ్జల ఆదినారాయణ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, సుంకుర రవికుమార్, విజయ్ కుమార్ ప్రేమ్ చంద్ రెడ్డి, నవీన్ అరుణ్ ఈశ్వరయ్య, బాబు, సలీం ,ప్రదీప్ రెడ్డి,ల లతో కలిసి జూన్ 4వ తారీఖు నిర్వహించబోయే వెన్నుపోటు దినం పోస్టర్లను పులివెందుల మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ నాలుగో తేదీ పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించబోవు వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రతి ఒక్క వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కారణం గా ప్రజలను మోసం చేసి సూపర్ సిక్స్ అంటూ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా తుంగ లో తొక్కిన కారణంగా వెన్నుపోటు దినంగా నిరసిస్తూ, జూన్ నాలుగవ తేదీన జరగబోవు కార్య క్రమానికి ప్రజలునాయకులు, కార్యకర్తలు ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న ,లక్ష్మీ భార్గవి, కాంతమ్మ, అరకట వేముల సుజాత, షాహిదా,సోపాల వీర, నగిరిగుట్ట నాగరాజు, కనక, ఆంజనేయులు, రాజేష్, శ్రీరాములు, రాఘవేంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల యోగా ర్యాలీ




ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: యోగాంధ్ర కార్యక్రమములో భాగముగా మండల పరిషత్ అభివృద్ధి వెంకట రమణయ్య ఆధ్వర్యంలో చిలమకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సచివాలయ ఉద్యోగులు గ్రామ ప్రజలతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలలో యోగా గురించిన అవగాహన కల్పించుటకు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చిలమకూరు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

## తహసిల్దార్ కార్యాలయంలో సిపిఐ నిరసన ... డిప్యూటీ తాహసిల్దార్‌కు వినతి పత్రం



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్ర గుంట్ల మండల పరిధిలో ఉన్న నిరుపేదలైన అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం తాహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసినట్లు సిపిఐ పార్టీ కార్యదర్శి శరత్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చే పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీలు ఇచ్చిందన్నారు. ఆ మేరకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలను అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాహసిల్దార్ యామినికి వారు వినతిపత్రం అందజేశారు.

# విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్సీ, మాజీ ప్రభుత్వ సలహాదారుడు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం గానుగపెంట గ్రామంలో శ్రీ గణపతి, శ్రీసీతా, లక్ష్మణ, హనుమత్ సమేత శ్రీకోదండ రామస్వామి ధ్వజ, శిఖర, కలశ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి పాల్గొని, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులువేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సింగల్ విండో చైర్మన్ వెంగల్ రెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, వీరభద్రుడు, రమణ, యూత్ లీడర్ చిత్తాప్రణీత్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాల్లో రెండు 2, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలాలు, నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి సీపీఐ, ఏఐవైయఫ్

## బి.మఠం తహశీల్దార్ వినతిపత్రం సమర్పించిన సీపీఐ నాయకులు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని విముక్తి చేసి అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలము ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రెండు ఎకరాల సాగు భూమి, టిడ్కో ఇల్లు పంపిణీ చేయాలని, సూపర్ సిక్స్ పథకాల అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మరియు అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ అధ్వర్యంలో సోమవారం బి.మఠం డిప్యూటీ తహశీల్దారు జాన్సన్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుళ్లపల్లి ప్రభాకర్ లు మాట్లాడుతూ. పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలం ఇస్తాం, రేషన్ కార్డుతో పాటు మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, 24 గంటలు త్రాగునీరు అందిస్తామని ఉపన్యాసాలతో ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెడుతున్నారని వారు ఆరోపించారు. దశాబ్దాల తరబడి పేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం కోసం అధికారులు అధికార పార్టీ నేతల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం దక్కడం లేదన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్ పాలనలో జగనన్న కాలనీల పేరుతో కేవలం ఒక సెంటు జాగా ఇచ్చి తక్షణం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోకపోతే రద్దు చేస్తామన్న షరతులతో భయపడి ప్రజలు ఐదు రూపాయలు పది రూపాయలు వడ్డీలకు అప్పు తెచ్చి కట్టి చేసిన అప్పు తీర్చుకోలేక తాకట్టు పెట్టే పరిస్థితికి వచ్చారన్నారు. నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో ఇవ్వడం వల్ల చాలామంది ప్రజలు ఇంటి స్థలాలు తీసుకోవడానికి నిర్మాణం చేపట్టడానికి నిరాకరించారన్నారు. చంద్రబాబు తాను అధికారంలోకి రాగానే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి 4 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేయిస్తానని ప్రకటించారు కానీ ఇంటి స్థలానికి అర్హులు కావాలంటే లో గతంలో ఎప్పుడూ ఎక్కడా స్థలం మంజూరు కూడా చేయబడి ఉండకూడదు అన్న షరతు పేద ప్రజల ఆశలపై నీళు చల్లినట్లే అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ఇంటి స్థలం మంజూరయ్యి కూడా ఇంటి స్థలం సరిపోదని, నిర్మాణ వ్యయం సరిపోదని కట్టుకొని వారికి, గుణాది లెవెల్లో ఉన్న వారిని కూడా పరిగణించకపోవడం విచారకరమన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 32 లక్షల మంది ఇంటి స్థలం పొందినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నప్పటికీ కట్టుకొని వారికి ప్రస్తుత ప్రభుత్వంలో స్థలము నిర్మాణ వ్యయాన్ని పెంచి నిర్మాణ దశలో ఉన్న వారికి అదనపు సహాయాన్ని పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చేజర్ల రవి యువకులు లోకేష్, సుజన్, సురేంద్ర పాల్గొన్నారు.

# జె.వి. వి.సభ్యత్వ నమోదు గోడ పత్రిక ఆవిష్కరణ



కడప సిటీ మేజర్ న్యూస్ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సభ్యత్వ ప్రచార ప్రారంభ సమావేశము సోమవారం ద్వారక నగర్‌లోని జ.వి.వే. ఆఫీస్ నందు ఘనంగా జిల్లా అధ్యక్షులు సమీర్ బాష అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నగర జెవివి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సామీర్ భాష మాట్లాడుతూ ఈనెల 2వ తేదీ నుండి జూలై 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సభ్యత్వ ప్రచార గోడపత్రికలు విడుదల చేశారు. సభ్యత్వ పుస్తకాలు నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. వీటి ద్వారా గ్రామస్థాయి లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక ప్రజలలో శాస్త్ర దృక్పథాన్ని, తర్కబద్ధ మైన ఆలోచనను ప్రోత్సహించే ప్రజాశాస్త్రసంస్థ. మూఢనమ్మకాలు, అజ్ఞానాన్ని నిర్మూలించేందుకు బహుళ ప్రచార కార్యక్రమాలు నిర్వ హిస్తుంది. ఈ ఉద్యమంలో ప్రతి విజ్ఞాన ప్రియుడిపాత్ర ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో ప్రకటించిన తేదీల లోపల జిల్లా వ్యాప్తంగా వీలైనంత ఎక్కువమంది సభ్యులను నమోదు చేసి శాస్త్రీయ చైతన్యాన్ని మరింత విస్తృత పరచాలని జిల్లా నాయకత్వం పిలుపు నిచ్చింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బాలబయన్న, వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు శివరాం, సభ్యులు సునీత, నరసిం హారెడ్డి, ప్రకాష్, గౌరీ శంకర్, గోవిందు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం

## ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు



కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సభాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పారదర్శకంగా పరిష్కార నివేదికను అందివ్వాలని ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని పరిశీలిస్తే..మైలవరం మండలం నవాబ్ పేటకు చెందిన వెన్నపూస శివశంకర్ రెడ్డి.. స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ వారు తన వ్యవసాయ పొలాల్లోకి వెళ్లేందుకు దారిలేకుండా చేశారని... తమకు న్యాయం చేయాలని అర్జీ పత్రాన్ని అందజేశారు. జమ్మల మడుగుకు చెందిన హరి ప్రసాద్.. తన కుమారుడు తారక రామారావు పేరును లీలా కార్తికేయగా మార్చుకోనుటకు వినతి పత్రాన్ని సమర్పించారు. రాజుపాలెం మండలం వెలవలి గ్రామానికి చెందిన జయంతి.. తనకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. మైదుకూరు మండల కేంద్రంకు చెందిన నారాయణ.. తన కుమార్తెకు రాజుపాలెం. మండలం వెల్లాల ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, ఎస్డీసీ వెంకటపతి, జిల్లా రిజిస్ట్రార్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పసుపులేటిని సన్మానించిన హరిప్రసాద్



కడప రూరల్ మేజర్ న్యూస్ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమింపబడ్డ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ విజయవాడలో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలకు హాజరైన కడప టిడిపి నేత, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, ప్రమాణ స్వీకారం అనం తరం పసుపులేటిని దుశ్యాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని అధిష్ఠానం గుర్తిస్తుందని చెప్పారు. రాష్ట్ర హస్తకళల చైర్మన్గా ఎన్నికైన పసుపులేటికీ శుభాకాంక్షలు తెలిపారు.

# కోలా ప్రకాశంకు నంది అవార్డు



పులివెందుల మేజర్ న్యూస్ కోలా ప్రసాద్ దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ ఆయన చేసిన సోషల్ సర్వీస్ కార్యక్రమాల వల్ల హైదరాబాదులో, ప్రతివ సేవ అవార్డు 2025 (బెస్ట్ సోషల్ వర్కర్‌గా) నంది అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డును కోలా ప్రసాద్ తండ్రి కోలా ప్రకాశం సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలా ప్రసాద్ చేస్తున్న మంచి కార్యక్రమాలు నాకు ఎంతగానో సంతోషాన్ని ఇచ్చాయన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. కోలాప్రసాద్ చేసే సేవ కార్యక్రమాలలో నా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. ఈ నంది అవార్డు కోల ప్రసాద్ అందుకోవడం పట్ల బంధువులు, స్నేహితులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులుఅశోకు, గంగయ్య, మనోహర్ ,డీజే మణి, మాణిక్యరావు పాల్గొన్నారు.

# శివాలయం భూమి కబ్జా చేసే ప్రయత్నం అడ్డుకున్న ఆలయ ఈవో చైర్మన్

## దేవస్థానం భూమి కబ్జా చేస్తే చట్టపరంగా చర్యలు...ఆలయ చైర్మన్ శివారెడ్డి ఈవో రామలింగారెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని రూపరాంపేట పురాతనశివాలయంకు చెందిన భూమినీ కబ్జా చేసేందుకు ప్రయత్నిం చగా విషయం తెలుసుకుని అడ్డుకున్న ఆలయ ఈవో చైర్మన్ మున్సిపాలిటీ పరిధిలోని రూపరాంపేట శివాలయం కు చెందిన భూములు గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ విలేజ్ లో సర్వే నెంబర్లు 982/1. 982/2 లలో 9ఎకరాల 72 సెంట్లు భూమి కలదు ఆలయ చైర్మన్ పాటూరు శివ శంకర్ రెడ్డి ఆలయ ఈవో రామలింగారెడ్డి కొండ్రెడ్డి గంగిరెడ్డిలు సర్వే చేయించి శివాలయం భూమికి సంబంధించిన హద్దులు ఏర్పాటు చేసుకున్నారు ఆ భూమి మున్సిపాలిటీ పరిధిలో ఉండడం ఆ భూమి విలువ కోట్లల్లో ఉండటంతో కబ్జాదారుల కన్ను పడింది సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు శివాలయం సంబంధించిన భూమి సుమారు 15 సెంట్లు ఆక్రమించేందుకు పునాదులు తీసి ఉంచారు విషయం తెలుసుకున్న శివాలయం చైర్మన్ శివ శంకర్ రెడ్డి ఆలయ ఈఓ కలిసి సదరు స్థలాన్ని పరిశీలించి అది శివాలయం చెందిన భూమిగా నిర్ధారించి పునాదులుపై మట్టి వేయించి యధా ప్రకారం చేశారు ఈ సందర్భంగా ఆలయ ఈవో రామలింగారెడ్డి చైర్మన్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ శివాలయం సంబంధించిన భూమిలో ఎటువంటి ఆక్రమణలు చేయాలని చూసినా కట్టడాలు నిర్మించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మీ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ శివశంకర్ రెడ్డి ఆలయ ఈవో రామలింగారెడ్డి బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్‌పై గ్రామసభలు




పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల డివిజన్ పులివెందుల మండలంలోని యర్రబెల్లి,యరబల్లి తాండ,నలపు రెడ్డి పల్లి, మల్లికార్జున పురం,ఈ కొత్తపల్లి,గ్రామంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ప్రణాళిక గ్రామసభలు,ర్యాలీలు,సన్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఆర్ ఎస్ కె సిబ్బంది రైతులు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది అరటి రైతులకు అరటిలో చేసే విధానాలపైన క్లుప్తంగా వివరించడం జరిగింది. పి ఎం డియస్ (నవ ధన్యలు ) వేయడం వలన వచ్చే లాభాల గురించి ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడిన తగ్గించి అతనికి ఆదాయాన్ని పొందవచ్చు అని కూడా తెలియజేయడమైనది కెమికల్ వాడుతున్న ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని చెప్పడంజరిగింది. ప్రకృతి వ్యవసాయ నినాదాలతో ఊరేగింపు ర్యాలీలు చేయించడం ఆదర్శవంతంగా ఉన్న రైతులకు సన్మానాలు చేయడం అరటి పెట్టే ప్రతి రైతు కూడా పలుపంటల ఆచరించాలని లాభాల గురించి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత,ఐసిఆర్పిలు లక్ష్మీదేవి,జయ లత, ముని లక్ష్మి,సీడీఐ సుబహాన్ బీ, మాస్టర్ ట్రై నర్ పాల్గొనడం జరిగింది

# ప్రతిభ కనబరిచిన శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు




పోరుమామిళ్ల మేజర్ న్యూస్. సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాలలో పోరుమామిళ్ల శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు టి. సుమన్ కుమార్ రెడ్డి 112 (256025006) ఆల్ ఇండియా ఇంజనీరిం గ్ విభాగంలో మరియు ఎస్. శశికుమార్ 1122 (256025033) ఆల్ ఇండియా ర్యాంకులతో సత్తా చాటారని కళాశాల కరస్పాండెంట్ కె. పాండురంగారెడ్డి విద్యార్థులను అభినందించడం జరిగింది. మా కళాశాల విద్యార్థులు అన్ని రకాల పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తున్నందుకు కరస్పాండెంట్ హర్షం వ్యక్తం చేశారు.

# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## తహసిల్దార్ అక్బల్ బాషా




దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ అక్బల్ బాషా మండల అధికారులను ఆదేశించారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ అక్బర్ బాషా, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల అర్జీలు అందించారు. వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సౌజన్య, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్,వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# తులసి రెడ్డిని కలిసిన శ్రీనాథ్



వేంపల్లి, మేజర్ న్యూస్: రాజం పేట కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అత్తింజేరి శ్రీనాథ్,ఆయన మిత్ర బృందం సుధాకర్, శ్రీనివాస్ సోమవారం వేంపల్లిలో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పలని సుబ్రమణ్యం స్వామి ప్రసాదాన్ని తులసి రెడ్డికి ఇచ్చారు.రాజంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై, నియోజక వర్గం సమస్యలపై చర్చించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో అటు వైకాపా, ఇటు టిడిపి కూటమి పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందాయని, ప్రజలు మళ్ళీ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తులసి రెడ్డి అన్నారు. నిరాశా, నిస్పృహలకు లోను కాకుండా అన్నమయ్య ప్రాజెక్టు, నిర్వాసితుల సమస్యలు, రైతాంగ సమస్యలపై, గల్ఫ్ దేశాలలో ఉన్న వారి సమస్యల పై పోరాడాలని తులసి రెడ్డి శ్రీనాథ్ కు సూచించారు.

# రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఉంచాలి

భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఇస్తున్న సందర్భం లో రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఉండేలా చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక భాజపా నాయకులతో కలసి తహసీల్దార్ హరినాథ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ 2020లో కరోనా కారణంగా ఏ ఒక్కరూ పస్తులు ఉండకూడదనే ఉద్దేశం తో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉచితంగా ప్రతిఒక్కరికి ఐదుకేజిల చొప్పున ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నారని చెప్పారు. అందుకు కృత్ఞత గా రేషన్ షాపుల్లో మోడీ చిత్రపటం ఉండేలా చూడాలని తహసీల్దార్ గారిని కోరినట్లు చెప్పారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలతో పాటు నరేంద్ర మోడీ చిత్రపటం ఉండేలా ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరడమైనది అని అన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్రరెడ్డి, రంగారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగల చంద్ర, ఎర్రబోయిన రవి యాదవ్, దొంతు సంతోష్, సురేష్, మోహన్ ,ముంటిమడుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజుల వసూలును అరికట్టాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల వసూలును అరికట్టాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సభ్యులు కోరారు. సోమవారం వారు ఈ విషయమై స్థానిక ఎంపీజే కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు, ప్రైవేట్ కాలేజీల నందు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని దీనిని అరికట్టడానికి ప్రభుత్వ అధికారులు మరియు కలెక్టర్ చొరవ తీసుకొని ప్రవేటు పాఠశాలలో విధిగా ఫీజులు నిర్ణయ పట్టిక ఏర్పాటు చేయాలని కోరారు. ఇంకా అనుమతులు లేని పాఠశాలలు కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నాడు నేడు పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వీటిని సత్వరం పూర్తి చేయాలని కోరారు. 2022 ు 23 సంవత్సరంలో గత ప్రభుత్వంలో రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ అందించి విద్యార్థుల తల్లిదండ్రులను ఆదుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించామని వివరించారు. అలాగే అదివారం విద్యార్థులకు బడిలో చేర్పిద్దాం అనే కార్యక్రమం ఎంపీజే ద్వారా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్, ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, పట్టణ కార్యదర్శి రఫీ, ఎంపీజే జిల్లా నాయకులు ఎస్పీ ముక్తియర్, సభ్యులు యూసుఫ్, అల్లా బకష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు సబ్ స్టేషన్లలో విద్యుత్ అంతరాయం

**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని మంగళవారం అనగా 3/6/2025 వ తేదీ ఉదయం నుంచి పులివెందుల లో 33 కేవి లైన్ వర్క్ జరుగుతున్న కారణంగా ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంట వరకు 33 కేవి అంబకపల్లి, మరియు మురారి చింతల సబ్ స్టేషన్ లకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావున రైతులందరూ సహకరించవలసినదిగా లింగాల మరియు వెలిదండ్ల ఏఈ రమేష్ బాబు తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు

## హోమాల్లో పాల్గొన్న సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు





**వేంపల్లె,మేజర్‌న్యూస్:** ఆలయ సంప్రోక్షణ సహిత కుంభాభిషేకం, శ్రీవెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమైనట్లు ఇఓ విశ్వనాథరెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు అచ్యుత నారాయణ నేతృత్వంలో ఒంటిమిట్టకు చెందిన అర్చకులు వేద మంత్రోచ్చరణతో భగవత విజ్ఞాపనం, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, సోకుంభ ఆవాహనం, అంకురార్పణ, సుదర్శన, నారసింహ, పవిత్ర సమర్పణ, శాత్తుమురై, లక్ష్మి హాయగ్రీవ హోమాలు, విష్ణు సహస్రనామ పారాయణం, వేద పారాయణం, మహా మంగళహారతి తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఈ హోమాల్లో సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు పాల్గొన్నారన్నారు. ఈ ఉత్సవాలకు సర్పంచ్ తో పాటు వైసిపి రాష్ట్ర ఆలయ సంప్రోక్షణ సహిత కుంభాభిషేకం, శ్రీవెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమైనట్లు ఇఓ విశ్వనాథరెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు అచ్యుత నారాయణ నేతృత్వంలో ఒంటిమిట్టకు చెందిన అర్చకులు వేద మంత్రోచ్చరణతో భగవత విజ్ఞాపనం, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, సోకుంభ ఆవాహనం, అంకురార్పణ, సుదర్శన, నారసింహ, పవిత్ర సమర్పణ, శాత్తుమురై, లక్ష్మి హాయగ్రీవ హోమాలు, విష్ణు సహస్రనామ పారాయణం, వేద పారాయణం, మహా మంగళహారతి తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఈ హోమాల్లో సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు పాల్గొన్నారన్నారు. ఈ ఉత్సవాలకు సర్పంచ్ తో పాటు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాచినేని వేణుగోపాల్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు మంగళవారం సాయంత్రం వేంపల్లె పట్టణ పురవీధుల్లో మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

# విభజన చట్టం ప్రకారం కేంద్రం ఆంధ్ర ప్రదేశ్‌కు ఇవ్వాల్సింది కొండంత, ఇచ్చింది గోరంత

కనీసం ఇప్పుడైనా ఇవ్వాలి – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి. డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విభజన జరిగి సరిగ్గా 11 సంవత్సరాలయింది. రాష్ట్ర విభజన సందర్భంగా నాటి కేంద్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్ర ప్రదేశ్‌కు 3 వరాలు ఇచ్చింది. అవి 1.ప్రత్యేక హోదా. 2.ప్రత్యేక ప్యాకేజీ.3. విభజన చట్టం లో వివిధ సెక్షన్ల క్రింద , షెడ్యూల్ల క్రింద 5 లక్షల కోట్ల రూపాయల మేరకు కేంద్రం రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయడం. ఈ 3 వరాలు అమలై వుంటే ఈ పాటికి సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయి వుండేది.రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి వుంటే ఈపాటికి అన్ని వరాలు అమలై వుండేవి. దురదృష్ట వశాత్తూ రాష్ట్ర విభజన అనంతరం కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన తెలుగు దేశం,వైకాపా అధికారంలోకి రావడం తో అమలుకు నోచుకోలేదు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి సంజీవిని.హక్కు.భిక్ష కాదు. మోడీ ప్రభుత్వ మోసగారి తనం వల్ల అమలు కాలేదు. విభజన చట్టం లో సెక్షన్ 46 క్రింద రాయల సీమకు, ఉత్తరాంధ్ర కు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీని కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలి.కానీ ఇవ్వ లేదు.3 వ వరం క్రింద దాదాపు రు 5 లక్షల కోట్ల రూపాయల సాయం కేంద్రం రాష్ట్రానికి అందించాలి.అందులో 1.సెయిల్ ఆధ్వర్యం లో కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించాలి.కానీ నిర్మించ లేదు.2.దుగరాజ పట్నం వద్ద మేజర్ ఓడ రేవు నిర్మించాలి.కానీ నిర్మించ లేదు. 3.పోలవరం జాతీయ ప్రాజక్టును త్వరితగతిన పూర్తి చేయాలి.కానీ నత్త నడకన సాగుతోంది. 4.రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపం లో నిధులు ఇవ్వాలి.కేవలం రు 2500 కోట్లు ఇచ్చి మిగతాది అప్పు తెచ్చుకోమని చెప్పింది. 5.విభజన జరిగిన సంవత్సరం లోపు చట్టం లోని తొమ్మిదవ,పదవ షెడ్యూల్ల క్రింద ఉన్న సంస్థలను విభజించి రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి. కానీ చేయలేదు. 6. అసెంబ్లీ నియోజక వర్గాలను 175 నుంచి 225 కు పెంచాలి.కానీ పెంచ లేదు. 7.విశాఖ,విజయవాడ మెట్రో రైల్లు ఏర్పాటు చేయాలి.కానీ ఎర్పాటు చేయలేదు.8.విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా చేయాలి.కానీ చేయ లేదు. 9.కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ రాలేదు.10.విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్ పూర్తి కాలేదు. 11.ఐఐటి,ట్రిబుల్ఐటీ,ఎన్ఐటి, ఏఐ ఐఎంఎస్,, ఐఐఎం, గిరిజన, సెంట్రల్, వ్యవసాయ, పెట్రోలియం విశ్వ విద్యాలయాలు పూర్తి కాలేదు. 13.కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయం రాష్ట్రం లో ఏర్పాటు కాలేదు. విభజన చట్టం ప్రకారం కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ కు ఇవ్వాల్సింది కొండంత.కానీ ఇచ్చింది మాత్రం గోరంత. ప్రస్తుతం టిడిపిపై ఆధారపడి కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మనుగడ సాగిస్తూ వుంది. కనీసం ఇప్పుడైనా చట్ట ప్రకారం కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన వాటిని సాధించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

# బుల్లెట్ వాహనాల సైలెన్సర్‌లు తనిఖీ



**కడప క్రైమ్ – మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఈ జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, కడప టౌన్ డీఎస్పీ, కడప ట్రాఫిక్ సీఐ ఉత్తర్వుల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ యు.వై జయరాములు ద్విచక్ర వాహనాల తనిఖీ నిర్వహించారు. కాలుష్య ప్రమాణాల నిబంధనలు ఉల్లంఘించి బుల్లెట్ వాహనాల సైలెన్సర్‌లు మార్చి నడుపుతున్న వారికి జరిమానా విధించి బైక్‌ల సైలెన్సర్‌లను తీసివేయించిన ఎస్ఐ మరోసారి శబ్ద కాలుష్యం చేసే ఇతర సైలెన్సర్ లు వాడితే బైక్ సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# లింగాల మండలంలో వెన్నుపోటు దినోత్సవం పోస్టర్లు ఆవిష్కరణ

పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు.

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల గ్రామంలో సోమవారం వెన్నుపోటు దినం పోస్టర్ ను లింగాల మండల వైయస్సార్ సీపీ కన్వీనర్ అంబక పల్లి బాబు రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరిస్తున్న లింగాల మండల నాయకులు, కార్యకర్తలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 4వ తేదీ ఉదయం 10 గంటల నుంచి పులివెందుల పాత ఎంఎల్ఏ ఆఫీసు దగ్గర నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ ఉంటుందని ర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లి కేశవరెడ్డి, నిరంజన్ రెడ్డి, వెంగల్ రెడ్డి, రాజీవ్ రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్ని సమాజసేవా మార్గంలో జరుపుకోవాలి

## జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి




కడప టౌన్ మేజర్‌న్యూస్: జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి ఆధ్వర్యంలో అఖిల పుట్టినరోజు సందర్భంగా తన సోదరుడు అరవింద్ చేతుల మీదుగా కడపలో పలు సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించారు, అందులో భాగంగా చౌడేశ్వరమ్మ వృద్ధాశ్రమంలో సరుకుల పంపిణీ, నిరాశ్రయులకు అన్నదానం, వన్యప్రాణులకు ఆహారం పెట్టడం, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్రకాష్ నగర్ లోని జె.ఎస్.ఒ.ఎస్. ఆర్గనైజేషన్లోని పిల్లలకి పుస్తకాలు, క్రీడా పరికరాలు ఇవ్వడంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ వ్యవస్థాపకుడు ఎం అశోక్ మాట్లాడుతూ పుట్టినరోజును ఆనందంగా గడపడం అందరికీ ఇష్టం, కానీ ఆ ఆనందాన్ని ఇతరులతో పంచుకోవడం ద్వారా మన జీవితానికి నిజమైన అర్థం వస్తుందని మరియు సేవే శ్రేష్ఠం అన్న భావనను మన సంస్కృతి చాటి చెబుతోంది కొనియాడారు. అరవింద్ మాట్లాడుతూ పుట్టినరోజుని విలాసాలకు లోబడి జరుపుకోవచ్చని కానీ అలా జరుపుకోవడం వల్ల మనకు మధురమైన జ్ఞాపకాలు మిగలవని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల సమాజానికి ఎంతో మేలు చేసిన వారి మౌతామని అన్నారు. మనకు వీలైనంత సమాజాభివృద్ధికి సహాయపడాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖాల నవీన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమం రంజిత్, రయాన్, పవన్ పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో.. 4 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం!




కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : జూన్ 5న హరిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా యోగి వేమన విశ్వవిద్యాలయంలో 5వేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ప్రకటించారు. పర్యావరణాన్ని రక్షించేందుకు, సుస్థిర జీవనాన్ని ప్రోత్సహించేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంపుదల కోసం, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న ప్రారంభమయ్యే భారీ నాటింపు కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లాలో సుమారు 4 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా అడవుల విస్తీర్ణం పెరిగి పచ్చదనం పెరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా డీఎఫ్‌ఓ వినీత్ కుమార్ మాట్లాడుతూ.. కడప జిల్లాలో వర్షాకాలం ముందుగానే ప్రారంభమవడం వల్ల, ఇప్పుడు మొక్కల నాటేందుకు అనువైన సమయం అని పేర్కొన్నారు. అన్ని శాఖలు ఇందులో చురుకుగా పాల్గొనాలని, అలాగే ప్రజలు కూడా మొక్కలు నాటి వాటి పెంపకంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని అన్ని నర్సరీ ఇన్‌చార్జిలు మొక్కలు నాటేందుకు ముందుకు వచ్చే ప్రతీ ఒక్కరికి ఉచితంగా మొక్కలను ఇవ్వాలని, వాటి రికార్డులు వాచ్ అండ్ వార్డ్ రిజిస్టర్లో నిష్టగా నిర్వహించాలని ఆదేశించారు. మొక్కలు తీసుకోవడం మాత్రమే కాకుండా, వాటిని నాటి పెంచి మన వాతావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు మరియు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే జీవనశైలిని అభివృద్ధి చేసుకోవాలని, అందరూ ఆహ్వానితులేనని డీఎఫ్‌ఓ వినీత్ కుమార్ సూచించారు.

# వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ద్వారా రైతులకు శిక్షణ



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో అలాగే కమలకూరు సచివాలయం రైతు సేవా కేంద్రంలో సోమవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ పథకం రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ శిక్షణా కార్యక్రమానికి కడపలోని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త లు డా.సురేష్ కుమార్ రెడ్డి, గిరీష్, వెంకట సుబ్బయ్య, హైదరాబాద్ లోని భారతీయ నూనె గింజల పరిశోధన కేంద్ర ప్రజ్వలన శాస్త్రవేత్త డా. మంగేష్ దూబే, మండల వ్యవసాయ అధికారి జి రామకృష్ణయ్య,బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు అనకర్ల అనూష , సచివాలయ కార్యదర్శి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని రైతులకు ఏ విధంగా వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులు, డ్రోన్ టెక్నాలజీ, ప్రాధాన్యతను వివరించటం జరిగింది. వరి,సజ్జ, చిరు ధాన్యాలు సాగు,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉద్యాన పంటలు సాగు విస్తీర్ణం పెంపు, ప్రకృతి వ్యవసాయ విధానాలు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు డా సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశు పోషణ, వ్యాధులు విషయంలో రైతులు తీసుకోవాల్సిన చర్యలు, పశుగ్రాసం పెంపకం, నత్రల మందు వంటి అంశాలపై రైతులకు వివరించారు భూసారం పెంపు నవధాన్యాలు సాగు, 365 రోజుల హరిత హారం, భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల వాడకం, అంతర పంటలు, పలు పంటలు, మిశ్రమ పంటలు గురించి రైతులకు పలు సూచనలు చేశారు. విత్తన శుద్ధి, వరి నారు కొసలు తుంచి నాటడం, సమగ్ర ఎరువుల యాజమాన్యం, కాలి బాటలు,గట్లు వెడల్పుగా ఉంచుకోవడం,వంటి అంశాలపై రైతులతో ముఖాముఖిగా చర్చించి వారికి తగు సూచనలు సలహాలు చేశారు పలు పంటలలో సస్య రక్షణ, ఉత్తమ యాజమాన్య పద్ధతులు ఖరీఫ్ సన్నద్ధత ప్రభుత్వ పథకాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, కిసాన్ డ్రోన్స్ పై చర్చించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి సుధాకర్ రెడ్డి , పొత్తపి నరసింహ, అయ్యవారయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ముక్తియర్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ముక్తియర్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సి.ఎం. సురేష్ నాయుడు ఆకాంక్షించారు. పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని సురేష్ నాయుడు కార్యాలయం నందు సోమవారం వి.ఎస్. ముక్తియార్ అంజుమన్ అహలే ఇస్లాం ప్రొద్దుటూరు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా జరుగుతున్న సన్మానాల పరంపరలో భాగంగా ముక్తియర్ కు శాలువాగప్పి ఘనంగా పూలమాలతో సన్మానించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలకు సహాయపడే వ్యక్తి అని నిస్వార్థపరుడని కొనియాడారు ఒక భవిష్యత్తులో అనేక పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, వెలవలి తెలుగుదేశం నాయకులు కల్లుట్ల మౌలాలి, కమ్ము సాబ్ గారి మహబూబ్ బాషా, బాబు సాహెబ్. ఖాజావలి వీరు కూడా సాల్వ పూలగుచ్చం మరియు పూలమాలతో సన్మానించారు. వీరితోపాటు అమృత నగర్ డెవలప్మెంట్ కమిటీ నిజాముద్దీన్ మరియు వారి కమిటీ సభ్యులు వారు కూడా శాలువా పులమాలతో ఘనంగా సత్కరించుకున్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మైనార్టీ నాయకులుగా సేవ లందిస్తున్న అయితే టిడిపి ప్రభుత్వం రావడానికి కృషిచేసిన ముక్తియార్ కి ఇంతవరకు రాష్ట్రస్థాయి ప్రభుత్వ నామినేటెడ్ చైర్మన్ గా ప్రకటించక పోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే గుర్తించి ఆయనకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. తమకు అమృత నగర్ లో ముక్తియార్ ముస్లిం కమ్యూనిటీకి చేసిన సహాయం మరువలేనిది అని సంవత్సరాలు చరిత్రలో నిలబడి పోతాయన్నారు అనేక మసీదులు ఈద్గా ఈద్గా నిర్మించడానికి అన్నింటికీ ముందుండి కృషి చేశారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఇద్దరు దొంగల అరెస్ట్

## సుమారు 2.20 లక్షల విలువ చేయు 45 గ్రాముల చోరీ సొత్తు రికవరీ - త్రీ టౌన్ సిఐ గోవింద రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బొల్లవరం వెంకటేశ్వర స్వామీ గుడి దగ్గరలో, రాయల్ కౌంటి వద్ద చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఇద్దరు దొంగల అరెస్ట్ చేసి వారి నుండి సుమారు 2.20 లక్షల విలువ చేయు 45 గ్రాముల చోరీ సొత్తు రికవరీ చేసినట్లు త్రీ టౌన్ సిఐ గోవింద రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక త్రీ టౌన్ పోలీసు స్టేషను లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల పై ప్రొద్దుటూరు డీఎస్పీ పి. భావన పర్యవేక్షణలో తనకు రాబడిన నమ్మకమైన సమాచారం మేరకు, ఎస్సై పి. హనుమంతు తన సిబ్బంది తో గత నెల 26వ తేదీ బొల్లవరం లోని వెంకటేశ్వర స్వామీ గుడి దగ్గరలో మరియు 28వ తేదీ ప్రొద్దుటూరు తాలుక పోలీసు స్టేషన్ పరిధిలోని రాయల్ కౌంటి వద్ద చైన్ స్నాచింగ్ కు పాల్పడిన దొంగలను కనిపెట్టామని, సోమవారం పట్టణంలోని చౌసేన్ వల్లి దర్గా సమీపంలోని సుందరాచార్ల వీధికి వెళ్ళు మలుపు వద్ద పబ్లిక్ రోడ్డులో అనుమానస్పదంగా వుండిన ఇద్దరు చైన్ స్నాచర్లు చింతకొమ్మదిన్నె మండలం, ఉటుకూరు గ్రామం, ప్రకృతి నగర్ ఎదురుగా నివాసం ఉండే మర్రి జాషువా, మైదుకూరు టౌన్ సాయినాథపురంకు చెందిన సిఎస్ఐ చర్చి సమీపంలో నివాసం ఉండే మర్రి జయ ప్రకాష్ ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 45 గ్రాముల చోరీ కాబడి వుండిన బంగారు ఆభరణములు రికవరీ చేయడమైనదని వివరించారు. కాగా ముద్దాయిలను గుర్తించి, వారి ఆచూకీ కనిపెట్టి, చోరీ సొత్తు రికవరీ చేయడంలో ప్రత్యేక ప్రతిభ కనపర్చిన ప్రొద్దుటూర్ 3 టౌన్ ఎస్సై లు అయిన హనుమంతు, వెంకట రెడ్డి లను మరియు సిబ్బంది అయిన ఏఎస్సై శ్రీరాముల సుబ్బన్న, కానిస్టేబుళ్ళు దస్తగిరి, సుబ్రమణ్యం, కుమార్, హోమ్ గార్డ్ జి. జనార్దన్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందిస్తూ , రివార్డులకొరకు పై అధికారులకు సిఫార్సు చేయడమైనదని తెలిపారు. కాగా ఆయన ఒంటరిగా వెళుతున్న మహిళ బంగారు వస్తువులపై నిఘా పెట్టి వారిని వెంబడించి, వారి మెడలోని బంగారు నగలను దోగాలించడమే లక్ష్యమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఒంటరిగా వెళుతున్న మహిళలు బంగారు వస్తువులు ధరించినప్పుడు జాగ్రత్త పడాలని వివరించారు. ముఖ్యంగా ఉదయం, సాయంకాల సమయాలలో వాకింగ్ చేసే మహిళలు మరియు చీకటి ప్రదేశాలలో ఒంటరిగా వెళ్ళు మహిళలు అప్రమత్తం గా ఉండి ఏదేని అనుమానితులు సంచరిస్తున్నారని తెలిసినచో వెంటనే 100 నెంబర్ కు గాని, దిశా అప్లికేషన్ ద్వారా గాని, 112 నెంబర్కు గాని తెలిపి, చైన్ స్నాచింగ్ దొంగతనాల నివారణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఇలాంటి దొంగతనాలు పునరావృత్తం కాకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.